పరిశోధనలు - 4

మైకేల్ ఫారడే

మైకేల్ ఫారడే 1791 సెప్టెంబరు 2 న లండను నగరంలో జన్మించాడు. తన తండ్రి కమ్మరి. చిన్నతనంనుంచీ మైకేల్ పనిచేసుకోవలసివచ్చింది. తను 13 ఏళ్ళ కుర్రవాడుగా ఉండగా కొన్ని పుస్తకాలమ్మే పెద్దరునిషి అతన్ని తన అభిమానంతో, జీతంలేకుండా తన వద్ద పనిచెయ్యటానికి పెట్టుకున్నాడు. ఆ పెద్దమనిషి అచ్చయిన కరపత్రాలను కొనాలం లెక్కనలోని వాటిని బైండు చేయించి పుస్తకాలుగా అమ్మేవాడు. ఆయన తయారుచేసే పుస్తకాలలో జ్ఞాన సర్వస్వాలుకూడా ఉండేవి. ఈ పుస్తకాలన్నిటినీ ఫారడే శ్రద్ధగా చదువుతూండేవాడు.

ఫారడే ఈవిధంగా అరువుపుస్తకాలు చదివి చాలా జ్ఞానం పోగు చేశాడు. అతను 20 ఏళ్ళవాడైతుండగా ఒకవాడు విద్యుచ్ఛక్తి పుస్తకం ఒకటి తనకు దీక్షతో చదువుకున్నాడు. ఆసమయానికి అక్కడికి ఒక పెద్దమనిషి పుస్తకాలవాడు వచ్చాడు. విద్యుచ్ఛక్తి గురించి ఫారడేకు గల ఆసక్తిమాని ఆనందించి, బహుమానంగా అతనికి కొన్ని టిక్కెట్లిచ్చాడు అని సర్ హంఫ్రీడేవీ ఇస్తున్న ఉపన్యాసాలు వినటానికి గాను టిక్కెట్లు! అప్పటికే చాలా ఉపన్యాసాలు జరిగాయి. ఇంకా కొన్ని మిగిలిఉన్నాయి. మైకేల్ ఫారడే తనకు లభించిన టిక్కెట్టుతో ఆ కొన్నిటికు ఉపన్యాసాలూ